# Phone call between Prime Minister ShriNarendraModi and H.E. Paul Kagame, President of Rwanda

June 05, 2020

# ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు రువాండా అధ్యక్షుడు గౌరవనీయ పాల్ కగామా మధ్య ఫోన్ కాల్

జూన్ 05, 2020

రువాండా అధ్యక్షుడు గౌరవనీయ పాల్ కగామేతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ఫోన్ కాల్ ద్వారా సంభాషించారు. 2018లో రువాండాలో జరిపిన చిరస్మరణీయ పర్యటన తర్వాత నుంచి ద్వైపాక్షిక సంబంధాల్లో చోటు చేసుకున్న పురోగతిపై ప్రధాని సంతృప్తి వ్యక్తం చేశారు. 2018లో పర్యటన సందర్భంగా ప్రధాని 200 భారతీయ ఆవులను బహుమతిగా ఇవ్వడాన్ని రువాండా అధ్యక్షుడు ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు. రువాండాలో బాలలకు పాల లభ్యతను మెరుగుపరచేందుకు ఇవి తోడ్పడ్డాయని, అలాగే రైతుల ఆదాయాలు కూడా పెరిగేందుకు దోహదపడ్డాయని ఆయన వివరించారు.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఇరు దేశాల వైద్య వ్యవస్థలు మరియు ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి నేతలు చర్చించారు. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు మరియు పౌరుల క్షేమం కోసం తీసుకున్న చర్యల గురించి వివరాలను పంచుకున్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో ఇరు దేశాలకు చెందిన ప్రవాస పౌరులకు సాధ్యమైనంత స్థాయిలో తోడ్పాటు అందించేందుకు నేతలు సమ్మతించారు.

కరోనా వైరస్‌తో రువాండా చేస్తున్న పోరాటంలో భారత్ వైద్య సహాయం సహా అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తుందని రువాండా అధ్యక్షుడికి ప్రధాని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు కగామే సారథ్యంలోని ప్రభుత్వం సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు చేస్తున్న ప్రయత్నాలను, ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనడంలో రువాండా ప్రజలు ప్రదర్శిస్తున్న కృత నిశ్చయాన్ని ఆయన ప్రశంసించారు.

ప్రస్తుత సంక్షోభ సమయంలో రువాండా ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ప్రధాన మంత్రి ఆకాంక్షించారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 05, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.